జగనన్న పాలన దేశానికి దిక్సూచి

- 99 శాతం హామీలు అమలు చేసిన ఘనత జగన్‌దే
- 'ఇంటింటికీ మన విశ్వన్న'లో విశ్వ, శంకరనారాయణ, పైలా




వజ్రకరూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు వై. విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణ తదితరులు, గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

వజ్రకరూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే దిక్సూచిలా నిలిచిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలో ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఏడీసీసీబీ చైర్‌పర్సన్ లిఖితతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం మెయిన్ బజారులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ గొప్ప మానవతావాది అన్నారు. జగన్ పాలన దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేశారన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసినట్లు తెలిపారు. జగన్ పాలనలో ప్రతి ఇంటికీ డీబీటీ,నాన్ డీబీటీ ద్వారా మేలు జరిగినట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రజల ఇంటి ముంగిటకే తీసుకెళ్లినట్లు తెలిపారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వాస్పత్రులు, పాఠశాలల రూపురేఖలు మారినట్లు తెలిపారు. జగన్‌పాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు.

ఎన్నికల్లో పయ్యావుల కేశవ్‌కు బుద్ధి చెప్పండి..

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పయ్యావుల కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని విశ్వ, శంకరనారాయణ పిలుపునిచ్చారు. ఎన్నికలు దగ్గర పడినప్పుడు మాత్రమే పయ్యావుల కేశవ్‌కు ప్రజలు గుర్తుకువస్తారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కేశవ్ హైదారాబాద్, విజయవాడలకు మాత్రమే పరిమితమయ్యారన్నారు. ఐదేళ్లలో ఏరోజూ ప్రజా సమస్యలు పట్టించుకోని కేశవ్.. నేడు ప్రజల వద్దకు వచ్చి ఓటు వేయాలని కోరుతున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికీ పథకాలు చేరాయని, ఓర్వలేక టీడీపీ నాయకులు వలంటీర్లపై అక్కసు వెల్లగక్కుతున్నారన్నారు.

హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకూ నీరు..

హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుకూ నీరు అందిస్తామని విశ్వేశ్వర రెడ్డి, శంకరనారాయణ అన్నారు. వజ్రకరూరు, గుంతకల్లు మండలాల్లో చెరువులకు నీరు అందించడానికి ఇప్పటికే సీఎం వైఎస్ జగన్ రూ.20 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడించారు. మండలానికి ఇన్‌పుట్ సబ్సిడీ రూ.17కోట్లు మంజూరయ్యిందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంలో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ప్రజలు అడుగడుగునా పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీలు సుశీలారాణి, సుంకమ్మ, ఎంపీటీసీ ఫిరోజ్‌బాను, పార్టీ మండల అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, వజ్రకరూరు సర్పంచు మోనాలిసా, మండల కార్యదర్శి నల్లబోతులరాజు, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, మండల ఉపాధ్యక్షుడు రాకెట్ల బాబు, వార్డు సభ్యుడు అచ్చనాల మధుసూదన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రవికాంతరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, మండల స ర్పంచులు మల్లెల జగదీష్, సురేంద్ర, నాయకులు రఘుపతి, బెస్త ఆది, నల్లబోతుల కిరణ్, ప్రభుదాస్, రమేష్ పాల్గొన్నారు.

నేడు 11వ వార్డులో ఎన్నికల ప్రచారం

ఉరవకొండ: పట్టణంలోని 11వ వార్డులో ఉదయం 6 గంటలకు ఎన్నికల ప్రచారాన్ని పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి నిర్వహిస్తారని పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి తెలిపారు. కొండప్పబావి నుంచి ప్రారంభమయ్యే ప్రచార కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నాలన్నారు.

సంక్షేమ పాలనను మరోమారు స్వాగతించండి




కంబదూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు రంగయ్య,శంకరనారాయణ,జిల్లా అధ్యక్షుడు పైలా, వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న తలారి రంగయ్య

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణ

కంబదూరు: కులమత, రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందించిన సంక్షేమ ప్రధాత సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోమారు ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓబయ్య కాలనీ, కోట వీధి, వైఎస్సార్ సర్కిల్, వడ్డే కాలనీ, చెక్‌పోస్టు ప్రాంతాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం వారు ఇంటింటికీ వెళ్లి జగనన్న పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా జగనన్న ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ రూ.లక్షల్లో లబ్ధి చేకూరిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని కోరారు. అనంతరం టీడీపీ, వైఎస్సార్‌సీపీ పాలనకు మధ్య తేడాను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, జెడ్పీటీసీ గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవిందు, హనుమంతరాయుడు, మండల కన్వీనర్ బాలరాజు, సచివాలయ మండల కన్వీనర్ సాకే గంగాధర్, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, వైస్ ఎంపీపీలు భీమేష్, తిమ్మారెడ్డి, నాయకులు తిమ్మరాయుడు, సుధీర్, చందన శివాజీ, బొమ్మయ్య, పరంధామరెడ్డి, మల్లూరి వెంకటేశులు, ఎంపీటీసీలు కుమార్, మల్లేశ్, సోమ శేఖర్, రమేష్, సర్పంచులు రాజగోపాల్, చంద్రశేఖర్, అమర్, జిల్లా అనుబంధ సంఘాల సభ్యులు విల్సన్, క్రాంతి, గోపి, రాజు, రామస్వామి, మైనార్టీ నాయకు లు ఫయాజ్, దాదు, వడ్డే అంజి, నాగు, వసంతరాయు డు, చంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కంబదూరులో ఎంపీ పర్యటన

కంబదూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య బుధవారం పర్యటించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఇంటింటికీ ఎన్నికల ప్రచారం చేపడుతున్నట్లు తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని హులికల్లు గ్రామ టీడీపీ నాయకులు సన్నరప్ప, ప్రభాకర్,ధోన్నాయా, కృష్ణప్ప, మురళి, శివ, శ్రీహరి వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పార్టీ కండువాలు కప్పి, ఆహ్వానించారు. కార్యక్రమంలో హులికల్లు ఎంపీటీసీ సభ్యుడు హనుమంతు, డీలర్ మల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరచేతిలో స్వర్గం చూపే రకం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



21వ వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: టీడీపీ అధినేత చంద్రబాబు అరచేతిలో స్వర్గం చూపించే రకం అని, సూపర్ సిక్స్ పథకాలంటూ మీ ముందుకొస్తున్న ఇలాంటి మోసగాడిని ప్రజలు నమ్మొద్దని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని 21వ వార్డులో వార్డు కౌన్సిలర్ డిష్ గోవిందు, పట్టణ కన్వీనర్ ఆరవా శివప్ప, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు గోవిందరెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనలో వచ్చే ఎన్నికల్లో గెలువడం అసాధ్యమని తెలుసుకుని బీజేపీ, జనసేనలతో జత కట్టి ఉనికి కోసం ప్రజలను మోసగించే కుట్ర చేస్తున్నట్లు ప్రజలకు వివరించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం..

జగనన్నను మళ్లీ సీఎం చేసుకునే బాధ్యత అక్కచెల్లెమ్మలదేనని రాయదుర్గం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. చంద్రబాబు అడుగడుగునా మహిళలను మోసం చేస్తే... అక్కచెల్లెమ్మల ప్రతి అడుగులో తోడుగా నిలిచి సాధికారత వైపు నడిపిస్తున్న నేత జగన్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మహిళలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్న రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలీబాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, షబ్బీర్, వన్నూరుస్వామి, బండి అజయ్, పొరాళ్ల గోవిందరాజులు, ప్రతాప్, మాజీ కౌన్సిలర్ రఘురాం, వార్డు ఇన్‌చార్జ్‌లు పైతోట రఘు, గంగాధర్ యాదవ్, వంశీ, రఫీక్, వైజాగ్ రవి, అబుబక్కర్, చంద్ర, కొలిమి ఆనంద్, సత్తార్ పాల్గొన్నారు.

టీడీపీ మోసానికే చేనేత కుటుంబం బలి



మాట్లాడుతున్న చేనేత విభాగం రాష్ట్ర నాయకులు

ఉరవకొండ: టీడీపీ చేసిన అన్యాయం, మోసంతోనే అన్నమయ్య జిల్లా మాధవపురంలో చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకుందని వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర నాయకులు అన్నారు. చేనేత కార్మికుడు సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యపై ఉరవకొండ టీడీపీ నేతలు అసత్య ప్రచారాలు చేస్తుండడాన్ని వీరు ఖండించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయలో విలేకరులతో మాట్లాడారు. చేనేత విభాగం రాష్ట్ర నాయకులు చెంగలమహేష్, చందా చంద్రమ్మ, గట్టు ఎర్రిస్వామి, ఎంసీ నాగభూషణం, మిడతల చంద్రమౌళి, పట్టణ కన్వీనర్ కొత్తపల్లి హరి మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం మాధవపురంలో చేనేత కార్మికుడి కుటుంబం ఆత్మహత్య చేసుకుందన్నారు. 2015లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో కార్మికుడి కుటుంబం 3 ఎకరాల పొలం కొన్నారని, అయితే అప్పట్లో టీడీపీ నేతలు అక్రమాలకు పాల్పడి ఆ భూమిని వేరే వ్యక్తుల పేరున ఆన్‌లైన్లో ఎక్కించారన్నారు.2017లో భూమి అమ్మాలని భావించిన నేత కార్మికుడు సుబ్బారావు ప్రయత్నిస్తే ఆ భూమి ఇతరుల పేరున ఉన్నట్లు గుర్తించి, మనస్తాపం చెందాడన్నారు. చేనేత కుటుంబం ఆత్మహత్యకు ప్రభుత్వమే కారణమని ఆరోపించడం సరికా ద న్నా రు. చేనేత నాయకులు నిమ్మల వెంకటరమణ, కరూర్ వెంకటేష్, వాసుదేవు డు, సాధువెంకటస్వామి, కాసుల అంజి, బీరేశివ, ఆరెరాజ, కామర్తి ఎర్రిస్వా మి, అమర్నాథ్, గిర్రెప్ప, పుల్లాబొజ్జన్న, సందా బాలాజీ, రామన్న పాల్గొన్నా రు.

చెక్ పోస్టుల్లో విస్తృత తనిఖీలు

శెట్టూరు: మండలంలోని చెక్ పోస్టుల్లో తనిఖీలు విస్తృతంగా చేస్తున్నట్లు రూరల్ సీఐ నాగరాజు అన్నారు. మంగళవారం రాత్రి ఆయన శెట్టూరు, కర్ణాటక బార్డర్‌లో ఉన్న చెక్‌పోస్టులను తనిఖీ చేశారు. చెక్‌పోస్ట్ మీదుగా వెళ్తున్న వాహనాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. చెక్‌పోస్టుల్లోని సిబ్బందికి సూచనలు చేశారు.

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ప్రారంభం

ఉరవకొండ: ఉరవకొండ ఆర్టీసీ డిపో ఆవరణలో ప్రయాణికులు, పాదచారులు, వాహనచోదకుల కోసం డీఎం బాలాజీ దయాళ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎస్టీఐ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలి

కూడేరు: ఎన్నికల నిబంధనలను ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తప్పనిసరిగా పాటించాలని మండల మోడల్ ప్రవర్తనా నియమావళి అధికారి ముస్తఫా కమల్ బాషా ఆదేశించారు. మంగళవారం ఆయన ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. రాజకీయ పార్టీల జండాలు, పోస్టర్లు , ఫ్లెక్సీలు ఎక్కడా కనిపించకూడదన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకొని ఎక్కడైనా ఉంటే వాటిని తొలగించాలన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

గుమ్మఘట్ట: ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ గౌరీదేవి తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ సురేశ్,ఈసీ అంజన్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు సర్మాస్, కృపాల్, దేవమ్మ, లావణ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

161 మంది విద్యార్థుల గైర్హాజరు

బొమ్మనహాళ్: మండలంలో మంగళవారం జరిగిన సైన్స్ పరీక్షకు మొత్తం 161 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఎంఈఓ మల్లికార్జున తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కూడేరు: ముద్దలాపురంలో లింగాలకుంట వద్ద మంగళవారం రాత్రి పేకాట స్థావరంపై సీఐ శివరాముడు తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. 13 మందిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.5160 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

మద్యం ప్యాకెట్ల స్వాధీనం

బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరుకు చెందిన పెద్దరాయుడు అనే వ్యక్తి నుంచి 60 (90 ఎంఎల్) కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న ఎస్ఐ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని హులికల్లుకు చెందిన బోయ రాజన్న అనే వ్యక్తి నుంచి 120 టెట్రా కర్ణాటక (మద్యం)ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ మంగళవారం తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

కూడేరు: మండలంలోని కలగళ్లలో ధనుంజయ అనే వ్యక్తి నుంచి కర్ణాటక మద్యాన్ని సీఐ శివరాముడు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు.

15 మద్యం ప్యాకెట్ల పట్టివేత

గుమ్మఘట్ట: గొల్లపల్లి సమీపంలో గాలిమారెమ్మ గుడి వద్ద రాతిబావి వంకకు చెందిన వెంకటేష్ నాయక్ నుంచి 15 టెట్రా మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

మూడు షాపులు దగ్ధం

ఉరవకొండ: పట్టణంలోని పాతబస్టాండ్ ప్రాంతంలో మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి హోటల్, లేడీస్ కార్నర్ పూర్తిగా కాలిపోయాయి. లేడీస్ కార్నర్ నిర్వహిస్తున్న గందోడి బాబు షాపులో షార్ట్‌సర్క్యూట్‌తో ఒకసారి మంటలు చెలరేగాయి. ఈమంటలు పక్కనే ఉన్న శీనా అనే వ్యక్తికి చెందిన హోటల్‌కు వ్యాపించాయి. హోటల్‌తో పాటు దాని పక్కనే ఉన్న ఎర్రిస్వామికు చెందిన కూల్‌డ్రింక్స్ షాపుకు వ్యాపించి, భారీగా మంటలు చెలరేగాయి. అది చూసిన కొందరు అప్రమత్తం అయి అగ్నిమాపక శాఖ వారికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈప్రమాదంలో దాదాపు రూ.10 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు షాపు నిర్వాహకులు తెలిపారు.

క్లుప్తంగా

రంగయ్య గెలవాలని పూజలు



నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలవాలని నసనకోట ముత్యాలమ్మ అమ్మవారికి వైఎస్సార్‌సీపీ నాయకులు టైలర్ శీన, దొడగట్ట సూరి యాదవ్, కై రేవు బొజ్జన్న, మంజునాథ్ పూజలు చేశారు. మంగళవారం వీరు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

ఉరవకొండ: రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఉపాధి కూలీలు, ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను మంగళవారం అందించారు. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ మాట్లాడుతూ ప్రస్తుతం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఉదయం 11 గంటల లోపు పనులను ముగించుకొని ఇంటికి చేరుకోవాలన్నారు. ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మెట్టు విశ్వనాథరెడ్డి

బొమ్మనహాళ్: దేవగిరి క్రాస్‌లో 35 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో మంగళవారం చేరాయి. రామన్న, హనుమంతు, శేఖన్న, మారెంపల్లి వన్నూరుస్వామి, బెస్త నాగరాజు, సుధాకర్, మల్లికార్జున, వెంకటేశులు, నాగరాజు, వన్నూరుస్వామి, దొమ్మురప్ప, హనుమేష్, నాగప్ప, చందావలి, రజాక్, మారెంపల్లి రాజ, వన్నూరుస్వామి, చిన్నసుంకన్న, సంతోష్, ము త్తన్న నాగరాజు, అంజిని, జయన్న, ఆనంద్, రవి, నాగరాజు, సలీమ్‌బాషా, సర్మస్‌వలి, జంగిల్ సాబ్‌కు వైఎస్సార్‌సీపీ నాయకుడు మెట్టు విశ్వనాథరెడ్డి పార్టీ కండువా వేసి, ఆహ్వానించారు.

100 చీనీ చెట్లు దగ్ధం

కూడేరు: ఉదిరిపికొండకు చెందిన రైతు కురుబ సిద్దప్ప చీనీతోటలో మంటలు వ్యాపించి, వంద చీనీచెట్లు కాలిపోయాయి. చీనీతోటకు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు వ్యాపించాయి. పొరుగు పొలాల రైతులు గమనించి మంటలు ఆర్పేశారు. అయితే అప్పటికే కోత దశలో ఉన్న 100 చీనీ చెట్లు కాలిపోయాయి. సుమారు రూ.1.5 లక్ష నష్టపోయినట్లు బాధితుడు తెలిపాడు.

ఎంఎల్ఎస్ పాయింట్ తనిఖీ



ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

కణేకల్లు: మండల కేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. అనంతపురం విజిలెన్స్ సీఐ శ్రీనివాసులు, ఏఓ వాసుప్రకాష్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రవీంద్రనాథ్, కానిస్టేబుల్ చంద్రశేఖర్ తనిఖీ చేశారు. బియ్యం, రాగి, ఆయిల్ బాక్స్‌ల నిల్వలు పరిశీలించారు. బియ్యం 314 కేజీలు, రాగి 28 కేజీలు ఎక్కువగా ఉన్నట్లు సీఐ గుర్తించారు.

ఓటరు నమోదుకు 15న తుది గడువు

రాయదుర్గం: 18 ఏళ్లు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఏప్రిల్ 15న తుది గడువు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కరుణకుమారి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో నమోదు ప్రక్రియ మాత్రమే కొనసాగుతుందన్నారు. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో గడువులోపు దరఖాస్తులు స్వీకరించబడతాయన్నారు. ఓటు హక్కు ఎలా చేసుకోవాలి లేదా ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబరు 1950కి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని మొలకాల్మూరు రోడ్డులోని మసీదులో 21వ వార్డు కౌన్సిలర్ డిష్ గోవిందు ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు హాజరయ్యారు. ఇఫ్తార్‌కు హాజరైన దీక్షాపరులకు భోజనం వడ్డించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్లు వలీబాష, శ్రీనివాస యాదవ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ఏపీ మోడల్ కాలేజీలో 2024–2025 విద్యా సంవత్సరం ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి మే 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.నాగరాజు మంగళవారం తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

కనుల పండువగా తిప్పేరుద్రస్వామి జాతర



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం: మండలంలోని ఎరడికెరలో గురుతిప్పేరుద్ర స్వామి జాతర మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం తిప్పేరుద్ర స్వామి మఠం నుంచి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఊరేగింపుగా తీసుకొచ్చి, రథంపై కొలువుదీర్చారు. అనంతరం వేలాది మంది భక్తులు నడుమ బొడ్రాయి నుంచి కొల్లాపురమ్మ గుడి మీదుగా చెక్ పోస్టువద్ద ఉన్న స్వామి వారి పాదాల కట్ట వరకు రథోత్సవం సాగింది.

తిప్పేరుద్రస్వామి రథోత్సవం



రథాన్ని లాగుతున్న భక్తులు

కుందుర్పి: వదనకల్లు గురు తిప్పేరుద్ర స్వామి రథోత్సవం మంగళవారం వేలాదిమంది భక్తుల మధ్య సాగింది. ఉదయం అగ్నిహోమం, అంకురార్పణం, మధ్యాహ్నం మడుగు రథోత్సవం, సాయంత్రం 4 గంటలకు దూళోత్సవంలో భాగంగా రథాన్ని గ్రామ పురవీధుల గుండా రథాన్ని ఊరేగించారు. శుక్రవారం పూల రథోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది.

కక్ష సాధింపు చర్యలు ఆపాలి

శెట్టూరు: ఆర్టీటీపై బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు మానుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సాకే గురుమూర్తి, తాలూక కన్వీనర్ రామన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రలోని ఫాదర్ ఫెర్రర్, అంబేడ్కర్ విగ్ర హాలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాల వేసి, నివాళులర్పించారు. సేవ్ ఆర్టీటీ ప్లకార్డులతో విగ్రహాల వద్ద కాసేపు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మైలారప్ప, చెలిమప్ప, బాబు, మూర్తి, గంపల రామాంజనేయులు, హరీష్, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



ఎర్రగుడిలో ప్రచారం చేస్తున్న నాయకులు

బెళుగుప్ప: మండలంలోని ఎర్రగుడి గ్రామంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం చేశారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పుష్పావతి, మండల సమాఖ్య కార్యదర్శి సుజాతమ్మ, యశోదమ్మ, వైస్ సర్పంచ్ వన్నూర్‌సాబ్, సచివాలయ కన్వీనర్లు శ్రీనివాసులు, అంగడి ఎర్రిస్వామి, పూల ప్రసాద్, పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్, నాయకులు నరిగన్న, రాజగోపాల్, చంద్రశేఖర్, పోతన్న, రాయల్ రాము, మహదేవ, జె.వన్నూరస్వామి , వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి ఆవరణలో వృద్ధుడు మృతి

కళ్యాణదుర్గం రూరల్: పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి ఆవరణలో గోపి (75) మంగళవారం మృతిచెందాడు. వివరాలు. బెలుగుప్ప మండలం విరుపాపల్లికి చెందిన గోపి అనారోగ్యంతో ప్రభుత్వాస్పత్రికి వచ్చి వైద్యం చేయించుకొని వెళ్లేవాడు. సోమవారం సాయంత్రం వైద్యం కోసం వచ్చి ఆస్పత్రి ఆవరణలో చెట్ల కింద ఉన్నాడు. ఛాతీనొప్పితో ప్రభుత్వాస్పత్రి బయటే కుప్పకూలిపోయాడు. మంగళవారం ఉదయం విధులకు వచ్చిన ఆస్పత్రి సిబ్బంది విషయాన్ని గమనించి, పరీక్షించగా, అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మృతుడు భార్య పార్వతి, కొడుకు చంద్రశేఖర్‌కు విషయం తెలియజేశారు.

హోం ఓటర్లను గుర్తించండి



మాట్లాడుతున్న ఆర్‌డీఓ రాణీ సుస్మిత

కళ్యాణదుర్గం రూరల్: నియోజకవర్గ వ్యాప్తంగా హోంఓటర్లను గుర్తించాలని ఆర్డీఓ రాణీ సుస్మిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ఓటర్ల అవకతవకలు, సవరణలు నేటితో ముగిశాయని, 18 ఏళ్లు నిండిన వారు ఏప్రిల్ 1వతేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 85 ఏళ్లు నిండి ఉండి 40 శాతం వికలత్వం ఉంటే హోం ఓటర్లుగా గుర్తించాలని సూచించారు.

అమిలినేనికి ఎన్నికల కోడ్ వర్తించదా?

కంబదూరు: కళ్యాణదుర్గం టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు ఎన్నికల కోడ్ వర్తించినట్లు లేదు. కోడ్ అమలులోకి వచ్చి వారం రోజులుపైగా గడుస్తున్నా చెన్నంపల్లిలో టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పోస్టర్లు నేటికీ దర్శనమిస్తున్నాయి. కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పక్కాగా నిర్వహించాల్సిన ఎన్నికల అధికారులు నిర్లక్ష్యంగా ప్రదర్శించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

టీడీపీ నేత ఇంటి గోడలపై పోస్టర్లు

రాయదుర్గం: సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని కోడ్ అమలులో ఉన్నా టీడీపీ నాయకులు ఖాతరు చేయడంలేదు. నేటికీ పట్టణంలోని శాంతినగర్ 32వ వార్డులో టీడీపీ నాయకుడి ఇంటి గోడకు 'బాబుష్యూరిటీ' పేరుతో అతికించిన పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. అటుగా వెళ్లిన వారంతా ఎన్నికల కోడ్ వీరికీ పట్టదా? అని చర్చించుకుంటున్నారు.

జగనన్న కోసం పని చేస్తాం

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం గ్రామానికి చెందిన వలంటీర్లు రాజశేఖర్, శ్రీనాథ్ మంగళవారం రాజీనామా చేశారు. ఎంపీడీఓ గూడెన్నకు రాజీనామా లేఖలను అందించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవడానికి పార్టీ తరపున ప్రచారంలో పాల్గొంటామని వారు స్పష్టం చేశారు.